# మార్కెట్‌లోకి సరికొత్త హైబ్రిడ్ టమాటా రక్ష



కడప : డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్ విత్తన భాగమైన శ్రీరామ్ బయోసీడ్ జెనెటిక్స్ నూతన సాంకేతికత ద్వారా రూపొందించిన అధిక దిగుబడినిచ్చు హైబ్రిడ్ టమాటో రక్ష అను నూతన విత్తనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మైదుకూరు(కడప జిల్లా) పట్టణంలో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, డీలర్లు, నర్సరీ వ్యాపారులు, ఈ రక్ష అను రకం వాడిన రైతులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో గల బయోసీడ్ కంపెనీ వారి పరిశోధన, అభివృద్ధి క్షేత్రంలో ఈ బయోసీడ్ రక్ష అను నూతన రకం టమాటోను తయారు చేశారని, వీరు ఇంతకు ముందు కూడా టొమాటోలో పొడవు కాయ రకాలైన బయో 2182, 2071 అను రకాలను తయారు చేసి మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో వీటిని అమ్మడం జరిగిందని ఈ రాష్ట్రాలలో వీటికి మంచి గిరాకీ ఉందని తెలిపారు. బయోసీడ్ పరిశోధన క్షేత్రం చాలా నూతన సాంకేతికతను ఉపయోగించి టమాటో, బెండ, మిరపలతో పాటు రైతులకు అధిక దిగుబడినిచ్చు అన్ని రకాల కూరగయాలను తయారు చేశారు.